www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం


తెలుగు దినపత్రిక

శనివారం 22 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 85 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## అనిల్ అంబానీకి బిగిస్తున్న ఉచ్చు

బ్యాంక్‌లను వేల కోట్లకు ముంచిన రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో భాగంగా తాజాగా రిలయన్స్ గ్రూప్‌నకు సంబంధించిన రూ.1,400 కోట్ల పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇప్పటికే రూ.7,500 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. తాజా చర్యలతో రూ.9,000 కోట్లకు పైగా ఆస్తులను అటాచ్ చేసినట్లయ్యింది. ఇది వరకు జప్తు చేసిన వాటిలో ముంబయిలోని పాలిహిల్‌లో ఉన్న అనిల్ అంబానీ నివాసం, నవీ ముంబయిలోని ధీరూభాయ్ అంబానీ నాలెడ్జ్ సిటీలోని 132 ఎకరాల భూమి, ఢిల్లీ, చెన్నై, పూణె,, హైదరాబాద్ వంటి ఇతర నగరాల్లోని నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి.



# ధరల దడ!

## ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

- మాంసంతో పోటీపడుతున్నాయిగా!
- చలి తీవ్రతతో సాగుకు రైతు వెనకడుగు
- వర్షాల వల్ల వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం
- ఇంతకు ముందున్న ధరలతో పోల్చితే కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో ప్రజలపై భారం

హైదరాబాద్

రాష్ట్రంలో కూరగాయల ధరలు బాగా పెరిగిపోతున్నాయి. ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన వర్షాలే. వర్షాల వల్ల వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ముఖ్యంగా కూరగాయలు, ఆకుకూరలు తడిచి పాడైపోయాయి. ఇప్పుడు చలి తీవ్రతకు దెబ్బతింటున్నాయి. దీంతో కూరగాయల దిగుబడి ఒక్కసారిగా పడిపోయింది. ఫలితంగా ఇంతకు ముందు ధరలతో పోల్చితే, ప్రస్తుత కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో ప్రజలపై భారం పడుతోంది. రైతులు సాగు చేసిన తోటలు తెగుళ్ల బారిన పడ్డాయి. వర్షాలు తగ్గాయని రైతులు ఊపిరి పీల్చుకునేలోపే ప్రస్తుతం చలి తీవ్రత పెరిగి వారిని చతికిల పడేసింది. పలు చోట్ల విత్తనాలు నేలలో వేస్తే అవి మొలకెత్తడం లేదు. మరికొన్ని చోట్ల మొలకెత్తినా పెరగడం లేదు. దీంతో వ్యవసాయాధికారుల సూచనలతో మందులు - మిగతా3లో



## ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

- కర్ణాటక సీఎం మార్పు అంశం...
- కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు



## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం

- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ
- పోలీసు శాఖలో ప్రధాన విభాగాలకు కొత్త సారథుల నియామకం
- చౌహాన్‌కు అదనపు డైరెక్టర్ జనరల్ బాధ్యతలు

హైదరాబాద్

తెలంగాణలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ బదిలీలలో భాగంగా పోలీసు శాఖలోని ప్రధాన విభాగాలకు కొత్త సారథులను నియమించింది. - మిగతా3లో

## డెడికేషన్ కమిషన్ నివేదికకు మంత్రివర్గం ఆమోదం

- రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ నేడు ఉత్తర్వులు
- మంత్రుల వద్దకే ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్న అధికారులు
- నేడు జీవో జారీ చేయనున్న పంచాయతీరాజ్ శాఖ
- జీవోకు అనుగుణంగా రిజర్వేషన్లు ఖరారు చేయనున్న ఎంపీడీవోలు, ఆర్డీవోలు





## రేవంత్ ముఠా హవా

- 9300 ఎకరాల కుంభకోణం: కేటీఆర్
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం ఉందా
- 'రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోంది

హైదరాబాద్

తెలంగాణలో భూకుం భకోణం జరుగుతోందని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. నాలుగు లక్షల కోట్ల విలువ చేసే భూమిని కొల్లగొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ ముఠా ప్రయత్నిస్తుస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఫార్ములా ఈ - మిగతా3లో

# కాంగ్రెస్ కిం కర్తవ్యం

## ఓముందు నుయ్యి వెనుక గొయ్యి...

- ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి
- దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ-డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీంకోర్టు జూలై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయం కోరారు. మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ - మిగతా3లో

## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం

- సేలం ర్యాలీకి అనుమతి ఇవ్వని పోలీసులు
- ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేం
- భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలి



# ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారు

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



### సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

### స్పందించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

### డీకే శివకుమార్‌కు ఏమైంది?

డీకే శివకుమార్.. కర్ణాటక డిప్యూటీ సీఎంగా ఉన్నారు. అయితే గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం మిగతా రెండున్నరేళ్లు డీకే శివకుమార్ సీఎం పదవి చేపట్టాలి. అయితే ఇప్పుడు డీకే స్వరం మారింది. మొత్తం ఐదేళ్లు సిద్ధరామయ్యనే సీఎంగా ఉంటారని అన్నారు. తనకు 140 ఎమ్మెల్యేల మద్దతు ఉందని అంటూనే సిద్ధరామయ్యనే మిగతా కాలం కూడా సీఎంగా కొనసాగుతారని స్పష్టం చేశారు. తామంతా సిద్ధరామయ్యకు సహకరిస్తామని తెలిపారు డీకే. మిగతా కాలం కూడా తాను సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య అడిగారని, అందుకు తాను కూడా సానుకూలంగానే ఉన్నట్లు తెలిపారు. ఇక క్యాబినెట్‌ను కూడా సిద్ధరామయ్యే విస్తరించే అవకాశం ఉందన్నారు. చాలామందికి మంత్రులుగా చేయడానికి మొగ్గు చూపుతున్నారని, ఆ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణ అనేది ఆయనే చూసుకుంటారన్నారు. క్యాబినెట్‌ను మొత్తం మార్చాలని హైకమాండ్ నిర్ణయం తీసుకుంటే అదే జరుగుతుందన్నారు. ఇక్కడ హైకమాండ్ ఆదేశాల ప్రకారమే ఉంటుంది. హైకమాండ్ ఫైనల్‌గా ఏం ఖరారు చేస్తుందో అదే జరుగుతుంది.

### గ్రూప్‌లు కట్టడం నా రక్తంలో లేదు

'నాకు మొత్తం 140 ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కానీ నాకు గ్రూప్‌లు కట్టడం చేతకాదు. అది నా రక్తంలోనే లేదు' అని అన్నారు. ఇక ఖర్గేను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎమ్మెల్యేలు కలవడంపై కూడా డీకే స్పందించారు. ' ఖర్గే సాబ్‌ను కలవడం అనేది ప్రతీ ఎమ్మెల్యేకు ఉన్న హక్కే. సీఎంను ఎలా కలుస్తామో.. ఖర్గే జీని కూడా అలాగే కలుస్తాం. ఢిల్లీకి వెళుతూ ఉంటాం. కలుస్తూ ఉంటాం. అది వారి హక్కు. నేనేమీ ఎవర్నీ తీసుకెళ్లి కలవను. కొంతమంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి ఖర్గేను కలిశారు. అది వారి హక్కు. ఇందులో నేను చెప్పేదేముంది' అని మీడియాను ఎదురు ప్రశ్నించారు.

### డీకేకు ఏమైంది?

గత కొంతకాలంగా కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర నడుస్తున్న చర్చ. కర్ణాటక తదుపరి సీఎం ఎవరు అనేది. ముందస్తు ఒప్పందం ప్రకారం.. సిద్ధరామయ్య రెండన్నరేళ్లు పూర్తి చేసుకున్నారు. అయితే తదుపరి సీఎంగా డీకే శివకుమార్‌కు ఇవ్వాలి. కానీ ఇప్పుడు మొత్తం మారిపోయింది,. మిగతా రెండున్నరేళ్లు సిద్ధరామయ్యే సీఎంగా ఉంటారని, తాము అంతా కలిసి ఆయనకు సహకారం అందిస్తామని డీకేనే చెప్పారు. అంటే ఇది హైకమాండ్ చెప్పిందా అనే ప్రశ్న ఇప్పుడు తలెత్తింది. ఇటీవల తదుపరి కర్ణాటక సీఎంగా రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఓ బాంబు పేల్చారు. దాంతో కర్ణాటక కాంగ్రెస్‌లో గ్రూప్‌లు ఉన్న సంగతి బయటపడింది. దీన్ని పసిగట్టిన హైకమాండ్.. సీఎంను మార్చకపోవడమనే ఉత్తమం అని భావించి ఉండాలి. డీకే వ్యాఖ్యలు కూడా అలానే ఉన్నాయి. తనకు ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ, గ్రూప్‌లు కట్టడం తన రక్తంలో లేదంటూ స్పష్టం చేశారు. అదే సమయంలో సిద్ధరామయ్యే సీఎంగా ఐదేళ్లు కొనసాగుతారన్నారు. దాంతో కర్ణాటక సీఎం మార్పు ప్రచారానికి తెర పడింది. హైకమాండ్ బుజ్జగించడంతోనే డీకే శివకుమార్ వెనక్కు తగ్గారనే ప్రచారం మొదలైంది.

### సీఎంగా నేనే ఉంటా: సిద్ధరామయ్య

ఇక కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సైతం సీఎం మార్పు అంశంపై స్పందించారు. సీఎం మా ర్పు అనేది ఉండదని, మిగతా ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఫలితంగా సతీష్ జార్కిహోళి కథ పక్కకు వెళ్లిపోయింది. తన వర్గంలోని సతీష్ జార్కిహోళికి సీఎం పదవిని మిగతా కాలం అప్పచెబితే బాగుంటుందని సిద్ధరామయ్య వర్గం భావించినా అది కర్ణాటక కాంగ్రెస్‌లో మరింత కాక పుట్టించే అవకాశం ఉండటంతో సిద్ధరామయ్యనే సీఎంగా కొనసాగిస్తే బాగుంటుందనే కచ్చితమైన అభిప్రాయానికి వచ్చిన తర్వాతే హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఢిల్లీ బాంబుపేలుళ్లకు హమాస్‌తో లింకులు?

ఢిల్లీ ఎర్రకోట బాంబుదాడి ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో ఉగ్రవాదుల కుట్రకోణాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలోని లాకర్లను ఆయుధాలు, ఇతర మందుగుండు సామాగ్రిని భద్రపరిచేందుకు టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లుగా ఎన్ఐఏ విచారణలో తేలింది. సరిగ్గా గాజాలో హమాస్ ఈ విధంగానే జరిగిందని ఒక వేళ ఈ ఉగ్రవాదులకు హామాస్‌తో లింకులున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తుంది. ఆసుపత్రులంటే ఎంతో మందికి ప్రాణాలు పోసే దేవాలయాలు. అటువంటి వైద్యశాలలను ఉగ్రవాదులు సంఘ విద్రోహ చర్యలకు కేంద్రస్థానంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఎర్రకోట బాంబు దాడిలో అరెస్టైన మహమ్మద్ షకీల్ జమ్మూకశ్మీర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తారు. అతను అరెస్టైన అనంతరం షకీల్ విధులు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఐఏ బలగాలు సోదాలు చేశాయి. ఆ ఆసుపత్రి లాకర్‌లో ఒక ఏకే-47 మిషన్ గన్‌తో పాటు మందుగుండు సామాగ్రి లభ్యమయ్యాయి. ఈ విషయంపై మరింత లోతుగా ఎన్ఐఏ విచారణ చేపట్టింది. దీంతో అనంత్ నాగ్, బారాముల్లా, బుద్గాం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆయుధాలు నిల్వ చేయాలని టెర్రరిస్టులు ప్లాన్ చేసినట్లు ఎన్ఐఏ విచారణలో తేలింది. ఆసుపత్రులలో మారణాయుధాలు దాచిపెడతే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో ఈ ప్లాన్ చేసినట్లు



దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి ప్రణాళిక గాజాలో హామాస్ చేసిందని దానిని వీరు కాఫీకొట్టారా లేదా ఆ ఉగ్రవాద సంస్థతో ఇక్కడి ఉగ్రవాదులకు సంబంధాలున్నాయా అనే కోణంలో ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది గాజాలో హమాస్ ఆల్ షిపా అనే ఆసుపత్రి కింద తన స్థావరాన్ని నిర్మించింది. దీనిని ఇజ్రాయిల్ సైన్యాలు గుర్తించగా అందులో పెద్దఎత్తున ఆయుధాలు బయటపడ్డాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లోనూ ఉగ్రవాదులు ఆసుపత్రులను ఆయుధాలు దాచడానికి వాడాలని ప్రయత్నించడంతో ఎన్ఐఏ వారి సంబంధాలపై అనుమానం వ్యక్తం చేస్తుంది.

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాదు.. అయినా మంత్రి!

**పట్నా:** ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నితీశ్ కుమార్ ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఎన్నిక కాని యువకుడితో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఫార్మల్ షర్ట్, జీన్స్ పాంట్ ధరించిన యువకుడు మంత్రిగా ప్రమాణం చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆ యువకుడు ఎవరనే ఆసక్తి అందరిలో నెలకొంది. అతడి పేరు దీపక్ ప్రకాశ్ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా కుమారుడు. విదేశాల్లో చదువుకుని వచ్చిన అతడికి అనూహ్యంగా మంత్రి పదవి దక్కడం చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలల్లో అతడు చట్టసభకు ఎన్నిక కావాల్సి ఉంటుంది. ఆయనను ఆర్ఎల్ఎం తరపున ఎమ్మెల్సీని చేస్తారని సమాచారం.

### చక్రం తిప్పిన ఉపేంద్ర

ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాల్లో విజయం సాధించింది. ఉపేంద్ర కుష్వాహా సతీమణి స్నేహలత.. ససారాం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నితీశ్ కుమార్ కేబినెట్‌లో ఆర్ఎల్ఎంకు దక్కే ఒక్క పదవి ఆమెకే కట్టబెడతారని ప్రచారం కూడా జరిగింది. అయితే తన వారసుడి రాజకీయ అరంగ్రేటం చేయిండానికి ఇదే సరైన సమయమని భావించిన ఉపేంద్ర సేఫ్ గేమ్ ఆడారు. తన కొడుకు దీపక్‌కు నేరుగా కేబినెట్ పదవి దక్కేలా చక్రం తిప్పారు. తన రాజకీయ వారసత్వం కొనసాగేలా దీర్ఘకాల వ్యూహంతో కుమారుడిని అనూహ్యంగా తెరపైకి తెచ్చారు. సామాజిక సమీకరణాలు కూడా దీపక్‌కు కలిసివచ్చాయి.

### చివరి నిమిషంలో తెలిసింది

మంత్రి పదవి గురించి తనకు కూడా చివరి నిమిషంలో తెలిసిందని దీపక్ తెలిపారు. "నాకు తెలిసినంతవరకు.. మా నాన్న, పార్టీ ముఖ్య నాయకుల మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రమాణ స్వీకారం చేయడానికి కొద్దిసేపటి ముందే నాకు తెలిసి.. ఆశ్చర్యానికి లోనయ్యానని మీడియాతో చెప్పారు. యువత, మహిళల కోసం పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని ప్రమాణ స్వీకారం తర్వాత అన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా, అయితే నితీశ్ కుమార్, అమిత్ షా సానుకూలంగా లేకపోవడంతో వైల్డ్ కార్డ్ ఎంట్రీతో అతడికి మంత్రి దక్కిందన్న ఊహాగానాలు వచ్చాయి. బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన 36 ఏళ్ల దీపక్ ఇప్పటివరకు క్రియాశీలక రాజకీయాల్లో లేరు. ససారాం నియోజకవర్గంలో తన తల్లి తరపున ప్రచారం చేసి వెలుగులోకి వచ్చారు.

## తేజస్ యుద్ధ విమానం క్రాష్...




దుబాయ్ ఎయిర్ షోలో ప్రదర్శన ఇస్తుండగా భారత వాయుసేన (%×ూఫీ%)కు చెందిన తేజస్ యుద్ధ విమానం ప్రమాదానికి గురైందని, ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. పైలట్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, పైలట్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపింది. ప్రమాదానికి గల కారణాలను నిగ్గు తేల్చేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఏవియేషన్ ప్రదర్శనలలో ఒకటైన దుబాయ్ ఎయిర్ షోలో ఏరియల్ డిస్‌ప్లే ఇస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తేజస్ యుద్ధ విమానానికి సంబంధించి ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. 2001లో తొలిసారి గాల్లోకి ఎగిరినప్పటి నుంచి సుమారు 23 ఏళ్ల చరిత్రలో మొదటి ప్రమాదం 2024 మార్చిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. అయితే ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డారు. తేజస్ 4.5వ తరం, అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పనిచేయగల మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్. ఇది వైమానిక దాడులు, క్లోజ్ కంబాట్, భూమిపై దాడి వంటి పలు రకాల పాత్రలను సులభంగా నిర్వహించగలదు. ఈ దుర్ఘటనతో దుబాయ్ ఎయిర్ షోలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రచారం పునరుద్ధరణకు టీవీకే సిద్ధం



కరూర్ తొక్కిసలాట దుర్ఘటనతో నిలిచిపోయిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రచారం మళ్లీ మొదలుకానుంది. డిసెంబర్ మొదటి వారంలో ప్రచారాన్ని పునరుద్ధరించాలని టీవీకే చీఫ్ విజయ్ నిర్ణయించారు. ఈ మేరకు డిసెంబర్ 4న సేలంలో భారీ ర్యాలీ నిర్వహించతలపెట్టారు.అయితే ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. కార్యక్రమం కోసం సమర్పించిన దరఖాస్తును తిరస్కరించారు. ఆ తేదీన భద్రతా కారణాలవల్ల అనుమతి ఇవ్వలేమని పోలీసులు తెలిపారు. పార్టీకి ఇచ్చిన లేఖలో మాత్రం భద్రతాసిబ్బంది లేకపోవడం, ఎంత మంది ప్రజలు హాజరవుతారనే కచ్చితమైన వివరాలు లేకపోవడం వంటి అంశాలను కారణాలుగా చూపారు. భవిష్యత్తులో విజయ్ ప్రజా సమావేశాలకు అనుమతి కోరినట్లయితే కార్యక్రమం తేదీకి నాలుగు వారాల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో టీవీకే ప్రచారాన్ని ప్రత్యామ్నాయ తేదీల్లో నిర్వహించుకునేందుకు అనుమతి కోసం త్వరలోనే దరఖాస్తు చేసుకుంటామని పార్టీ వర్గాలు తెలిపాయి. సేలం తర్వాత ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లో కూడా విజయ్ ప్రచారం చేయాలని యోచిస్తున్నారు.

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ



అక్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మమతాబెనర్జి సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జి పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో షా పై వ్యాఖ్యలు చేశారు. కాగా, ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతాబెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

## హాస్పిటల్ ఎమర్జెన్సీ రూమ్‌లోనే వధువుకు తాళి కట్టిన వరుడు



కొచ్చి: కేరళలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ గది ఓ జంటకు పెళ్లి వేదికగా మారింది. బెడ్‌పై పడుకున్న వధువు మెడలో తాళి కట్టాడు వరుడు. వివరాల్లోకి వెళ్తే.. అలపుజకు చెందిన అవని అనే అమ్మాయి.. తుంబోలికి చెందిన వీఎం షారన్ అనే అబ్బాయి వీసీఎస్ లేక్‌షోర్ ఆస్పత్రి ఎమర్జెన్సీ రూమ్‌లో పెళ్లి చేసుకున్నారు. వాస్తవానికి తుంబోలిలో శుక్రవారం మధ్యాహ్నం ఆ జంట పెళ్లి చేసుకోవాల్సి ఉంది. అయితే బ్రైడల్ మేకప్ కోసం వధువు అవని మరో గ్రామానికి వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆమె కారు కంట్రోల్ తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ఆ అమ్మాయిని కొట్టాయం మెడికల్ కాలేజీలో చేర్పించారు. వెన్నుపూసకు గాయం కావడంతో వధువు అవనిని ఎర్నాకుళం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే పెళ్లి ముహూర్తం మధ్యాహ్నం 12.15 నుంచి 12.30 గా ఫిక్స్ చేశారు. కానీ అవని గాయపడడంతో ఆ ముహూర్తం మిస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే రెండు కుటుంబాలు ఆ మంగళకరమైన ముహూర్తంలోనే పెళ్లి చేసుకోవాలని నిశ్చయించుకున్నాయి. దీంతో డాక్టర్ల అనుమతి తీసుకుని పెళ్లికి ఏర్పాట్లు చేశారు. ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌లోనే అవని బెడ్‌పై పడుకొన్నది. ఆమె మెడలో షారన్ తాళి కట్టాడు. అనుకున్న ముహూర్తం ప్రకారమే తాళి కట్టినట్లు డాక్టర్ సుదీష్ కరుణాకరన్ తెలిపారు

## గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 15 మంది దుర్మరణం

పాకిస్థాన్‌లోని ఓ గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లోగల ఓ గమ్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా బాయిలర్ పేలిపోయింది. ఈ పేలుడులో సుమారు 15 మంది మృత్యువాతపడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకుగల కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. కాగా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని పారిపోయాడు. స్థానిక పోలీసులు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇల్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలకు ఆదేశించారు. కాగా పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయిని స్థానిక మీడియా పేర్కొంటోంది. గత ఏడాది కూడా ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12 మంది మరణించారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

# నవంబర్ 23, 24 తేదిలలో మణుగూరులో సిఐటియు జిల్లా మహాసభలు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్




**సామాన్యుడి అస్త్రంమణుగూరు** :నవంబర్ 23 24 తేదీలలో మణుగూరులో జరుగుతున్న సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొని ఏ.జే.రమేష్ మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరులో సిఐటియు జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధికి కొత్త గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జిల్లాలో అత్యధిక మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిపించినప్పటికీ వారి జిల్లా కార్మిక వర్గానికి చేస్తున్న మేలు ఏమీ లేదని సిఐటియు పేర్కొన్నది. రాష్ట్రంలో కార్మిక వర్గానికి వేతనాలు పెంపుదల పర్మినెంట్ చేయటం ఉద్యోగ భద్రత కల్పించడం కీలకమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయలేకపోయిందని సిఐటియు విమర్శించింది. జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది. జిల్లాలో విస్తారంగా ఘనులు ఖనజాలు ప్రకృతి సంపద నీటి వనరులు ఉన్నాయని వీటిని వినియోగించే ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా జిల్లాను బహుముఖంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉన్నాయని ఆ దిశగా ప్రభుత్వ నిర్ణయం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. మహాసభలు ప్రచారం ఉధృతంగా సాగుతుంది. మణుగూరు పట్టణంతో పాటు మనుగూరు నియోజకవర్గంలోని ప్రతి కార్మికుల్ని కలిసి మహాసభల డిమాండ్లను మహాసభ సందేశాన్ని కార్మికులకు చేరవేస్తున్నారు. జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల పైన దాడి చేస్తుందని విమర్శించారు. లేబర్ కోడులు రద్దు చేయాలని కార్మిక వర్గం పోరాటాలు చేస్తుందని ఈ పరిస్థితుల్లో లేబర్ కోడ్లను దొడ్డిదారిన అమలు చేయడం కోసం శ్రమశక్తి నీతి 2025 అనే కొత్త స్కీమును ప్రవేశపెట్టి దాని ద్వారా కార్మిక హక్కులపై దాడి చేస్తుందని విమర్శించారు. సృష్టికర్తలైన కార్మికుల రైతుల హక్కుల కోసం కార్మిక కర్షక ఐక్యతతోటి పోరాటం చేయాలని తీర్పునిచ్చారు. కులం మతం ప్రాతిపదికన ప్రజలను చీల్చే బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను ఐక్యంగా ప్రతికటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్య, లైటింగ్ సమస్యను పరిష్కరించాలి

అఖిలపక్ష పార్టీలు, సంఘాల డిమాండ్



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** :మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు సమస్యను, లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసీల్దార్ కి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కి, జిల్లా కలెక్టర్ కి ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు పరిస్థితిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, సమస్య తీవ్రతను అర్థం చేసుకొని తక్షణమే మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తామని తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతామని అన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ నిర్లక్ష్యం చేస్తే అఖిలపక్ష పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో కలిసి వచ్చే అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.మధుసూదన్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్), దుగ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, జి.వెంకటేశ్వర్లు (సిపిఐ), వై. పూర్ణచందర్ రావు, యార్లగడ్డ.రాజా, మద్దెల భద్రయ్య, (టిడిపి), లింగంపల్లి రమేష్, (బిజెపి), రవి (ఎన్ డి), బోయిల్ల వెంకటేశ్వర్లు, కొండయ్య, చిట్యాల రజిత (ఎమ్మార్పీఎస్), జె. సూర్యనారాయణ, తురక మధు (బీసీ సంఘం), వేర్పుల నరేష్ (మాల మహానాడు) తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు కాస్త ఇటు చూడరా.

**అసంపూర్తిగా అంగన్వాడి భవనం**

**కాంట్రాక్టర్ పేరు చెబితేనే భయపడుతున్న ప్రభుత్వ అధికారులు**

**ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కావడమే దానికి కారణమా.?**





**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : మణుగూరు మండలం ఇప్పల సింగారం పంచాయితీలో గత మూడు సంవత్సరాల నుండి అంగన్వాడి పక్క భవనం పనులు మొదలుపెట్టగా, నేటికీ అవి పూర్తి కాక అద్దె భవనంలోనే పిల్లలు మగ్గిపోతున్నారు. అద్దె భవనాల్లో అంగన్వాడి పాఠశాల నడపలేక నెలకో వీధి, పుటకో ఇల్లు లాగా మారింది. అంగన్వాడి పిల్లల పరిస్థితి. అంగన్వాడి భవనం త్వరగా పూర్తి కావాలని ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని అంగన్వాడి టీచర్ చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడైన హరిశంకర్ గుత్తేదారుడుగా ఉండడమే అని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ అధికారులు కూడా ముందు చూస్తే నుయ్యి వెనుక చూస్తే గొయ్యిలా ఉండడంతో, అధికారులు కూడా చేసేదేమీ లేక నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. మరి ఏళ్ళు గడుస్తున్నా పిల్లల భవిష్యత్తు వారి తలరాతలు మారేదెన్నడు. అంగన్వాడీ చదువుకు భవనం పూర్తయ్యేది ఎప్పుడు, అంగన్వాడి పిల్లల సమస్య తీరేది ఎప్పుడు. ఎమ్మెల్యే అనుచరుడు అయినంత మాత్రాన రేపటి ఉజ్వల భవిష్యత్తు తరాలకు మార్గదరికంగా ఉండాల్సిన భవనాల విషయంలో కాలయాపన చేయడం ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా పనులు పూర్తి చేసి పిల్లలకు విద్యను అందించాలని ఆ యొక్క పనుల విషయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని ఇప్పల సింగారం పంచాయితీ ప్రజలు కోరుకుంటున్నారు. లేని పక్షాన జరగబోయే స్థానిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించవలసి వస్తుంది అని ఈ సందర్భంగా హెచ్చరించడమైనది.

## ప్రకృతి పద్ధతిలో వరి సాగుపై ఫీల్డ్ మేళా



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** : ఇల్లంతకుంట: గ్రామ నవనిర్మాణ సమితికృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, అజీమ్ ప్రేమ్‌జీ సంస్థ ఆర్థిక సహకారంతో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్‌లో భాగంగా మంగళవారం ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాములపల్లి, వాగొడు రామన్నపల్లెలలో వరి పంటపై ఫీల్డ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా సేద్య శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలు, సహజ వనరులతో కషాయాల తయారీ, రసాయన రహిత సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కషాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భూమి ఆరోగ్యం, రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించాలని సూచించారు. తదుపరి రైతులతో కలిసి ప్రకృతి పద్ధతిలో సాగు చేసిన గుత్తికొండ రవికుమార్ వరి క్షేత్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, ఇంచార్జ్ మురళీధర్, ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ బండి మమత, బొమ్మిదేని అజయ్, మునిగాల కిరణ్, తాళ్లవిద్య, ఎడ్ల రమేష్, తాటి కంటి శ్రీనివాస్, రాము శ్రీనివాస్, ప్రవీణ్ తోపాటు 80 మంది రైతులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట గ్రామ యువతకి స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట** : ఇల్లంతకుంట గ్రామంలో యువత ప్రోత్సాహార్థం యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ యువతిలో క్రీడలపట్ల ఆసక్తి పెంచే లక్ష్యంతో వాలీబాల్ నెట్, జెర్సీలు సహా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గంగారపు మహేష్ మాట్లాడుతూ“యువత సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి స్పోర్ట్స్‌కు దగ్గరవ్వాలి. క్రీడలు మన ఆరోగ్యానికి, జీర్ణక్రియకు మేలు చేస్తాయి. ఆరోగ్యంగా జీవించాలంటే క్రీడలు తప్పనిసరి. అందుకే యువతికి స్పోర్ట్స్ సామాగ్రిని అందజేశాను. గ్రామ యువత రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని నా ఆకాంక్ష” అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత: శనిగరపు అభిరామ్, చిలుముల జితేందర్, కొత్తూరు సంతోష్, శనగరపు వివేక్, అంతడుపుల సందీప్, అనుము రామ్‌చరణ్, శనిగరపు ఆదిత్య తదితరులు

## కేటీఆర్ పై జరుగుతున్న కుట్రలపై స్పందించిన బిఆర్ఎస్ జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్



**సామాన్యుడి అస్త్రం జనగామ** కేటీఆర్ గారిపై జరుగుతున్న కుట్రలపై స్పందించిన బిఆర్ఎస్ జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో దొంగఓట్లతో గెలిచి అదే దౌర్జన్యాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నారు గవర్నర్ మీద ఒత్తిడి తెచ్చి కేసులు పెడుతున్నారు ఎలాంటి కేసులనైనా ఎదురుకుంటాం మా వెంట ప్రజలు ఉన్నారు.. న్యాయస్థానాల పై మాకు నమ్మకం ఉంది రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేయాలి లేదంటే ప్రజలే మీకు స్థానికసంస్థల ఎన్నికల్లో బుద్ధి చెపుతారు

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద పహాడ్ ప్రభుత్వ పాఠశాల దత్తత, ఉచిత కంటి పరీక్షా శిబిరం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా జనగామ మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతో కళ్ళజోడులు పంపిణి మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయిన గౌరవ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శిరీష పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు వచ్చి మా గ్రామాన్ని దత్తాత తీసుకొని పిల్లలకు అవసరం అయిన విద్య, కళలు మరియు ఆరోగ్యం వంటి అంశాల పైన పని చేయడం అభినందనియం అని పేర్కొన్నారు.అదే విధముగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యు. శ్రీహరి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్లల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుంది అని అన్నారు.అదే విధముగా ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో వున్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆయా రంగాలలో అభివృద్ధి చెందే విధముగా సేవలు కొనసాగించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ మాట్లాడుతు పిల్లలకు అవసరం అయిన ప్రతి అంశాన్ని తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం అని ఆనందని వ్యక్తపర్చడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు ఆంజనేయులు,మోటివేషన్ స్పీకర్ నరేష్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన అడ్వైజర్

**/సైంటిస్టు "జి", ఐఆర్ఓ, ఏంఓఇఎఫ్ సీసీ కత్తుల తరుణ్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : తేదీ:21.11.2025న, కేంద్ర ప్రభుత్వ పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ విభాగ అడ్వైజర్ / సైంటిస్టు "జి", ఐఆర్ఓ, ఏంఓఇఎఫ్ సీసీ, కత్తుల తరుణ్ కుమార్ తమ అధికారిక పర్యటనలో భాగంగా శుక్రవారం నాడు మణుగూరు ఏరియా పర్యటనకు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జీఎం కార్పొరేట్( ఎన్విరాన్మెంట్) బి. సైదులు మరియు సంబంధిత అధికారులతో కలిసి ఎంఎన్ జీఓసి, కొండాపురం భూగర్భ గనిని పరిశీలించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా అడ్వైజర్ / సైంటిస్టు "జి", ఐఆర్ఓ, ఏంఓఇఎఫ్ సీసీ కత్తుల తరుణ్ కుమార్ ఎంఎన్ జీఓసి గని అధికారులచే సాదర స్వాగతం అందుకొని ఎంఎన్ ఓసి వ్యూ పాయింట్ నుండి క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించడం జరిగింది. గనులలోని పర్యావరణ పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించడం జరిగింది. అలాగే ఎంఎన్ ఓసి గని ప్రాంతమంతా పర్యటించి పర్యావరణ పరిరక్షణ నిబంధనలను అమలు పరుస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గని యొక్క ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్ ను మరియు మొక్కలు పెంచిన పద్ధతిని పరిశీలించి అభినందించారు. అలాగే సెట్లింగ్ పాండ్స్, రాక్ టో వాల్స్, క్రషర్స్, బెల్ట్ కన్వేయర్స్, ఈటిపి, ఎసిపి, సిఏక్యూఎంఎస్ భాగాలను పరిశీలించారు. అనంతరం కేపియూజి గనిని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్ ఓసి ఈ. శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి కొండాపురం వేణు మాధవ్, డిజిఎం (సివిల్) జి.శివ ప్రసాద్, మణుగూరు ఓసి మేనేజర్ బి. వెంకటేశ్వర్లు, కేపియూజి మేనేజర్ పి. నరసింహ రావు, కార్పొరేట్ పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్, ఏరియా పర్యావరణ అధికారి జే. శ్రీనివాస రావు, సేఫ్టీ అధికారి ఎంఎన్ జీఓసి ఆర్. భాస్కర రావు, సిఫ్టీ అధికారి



కేపియూజి మధు బాబు, ఫారెస్ట్ అధికారి బి. కల్యాణ్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు

**సామాన్యుడి అస్త్రం జనగామ** వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అందిస్తున్న నాయకులు నవంబర్ 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహ ధర్నా ఏఐకేఎస్,సిఐటియు,ఎఐఎడబ్ల్యుయు జిల్లా కమిటీలు పిలుపు తెలంగాణ రైతు సంఘం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పోత్కనూరి ఉపేందర్ అధ్యక్షత వహించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ దేశంలో కార్మిక కర్షక మైత్రితో కేంద్రంలోని బీజేపీ మోడీ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఓడించాల్సిన అవసరం ఉందని దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నదని కార్మిక కర్షక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని నవంబర్ 26వ తేదీన జిల్లా కలెక్టర్ సందర్భంగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం 9.12, 2021న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలి. కనీస మద్దతు ధరల చట్టం (సి2ం50) కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ చేయాలి. వెంటనే ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోని అన్ని మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి. వరి సేకరణపై తేమ పరిమితిని 17 శాతం నుండి 22శాతానికి పెంచాలి. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలి. మైక్రో ఫైనాన్స్ దోపిడీని నియంత్రించాలి. వడ్డీ రేటును నియంత్రించాలి. రుణగ్రహీతలను వేధించడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రైతులకు వడ్డీ లేని రుణ పథకాన్ని అమలు చేయడానికి ఆర్బిఐ మిగులును నాబార్డ్కి బదిలీ చేయాలి.విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. విద్యుత్ బిల్లు - 2025ను రద్దు చేయాలి. గృహవినియోగ దారులందరికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. భారతదేశంపై అమెరికా 50 శాతం సుంకాలు విధించడాన్ని ఎదుర్కోవాలి. పత్తి, పాడి పరిశ్రమ రంగాలలో స్వేచ్ఛా వాణిజ్యం వద్దు. పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన నోటిఫికేషన్ ను ఉపసంహరించాలి. ఇండో-బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగుమతులను నిషేధించాలి.తీవ్రమైన వరదలు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి. వరద పరిస్థితికి కారణాలు, పర్యావరణ ప్రభావ అధ్యయనం లేకుండా సున్నితమైన హిమాలయ ప్రాంతాలలో సహజ వనరులను కార్పొరేట్లు స్వాధీనం చేసుకోవడం వల్ల కలిగే ప్రభావంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి. పంజాబ్లో మరణించిన కుటుంబాలకు జీవనోపాధికి, బాధితుల సామాజిక, ఆర్థిక జీవితాన్ని పునర్నిర్మించడానికి రూ.25,000 కోట్లతో సహా అన్ని విపత్తు ప్రభావిత రాష్ట్రాలకు రూ.1 లక్ష కోట్ల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు పరిహారం ఇవ్వాలి. నష్టాలను అంచనా వేయడానికి, నిజమైన లబ్ధిదారులకు పరిహారం అందడానికి భౌతిక సర్వే చేయించాలి. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. ఈ పథకం ద్వారా 200 రోజుల పని, రోజు కూలీ రూ.700 ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. క్యాజువల్, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలి.ప్రభుత్వ, ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలి. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. రిజర్వేషన్లను కాపాడటానికి ప్రైవేటీకరణను ఆపాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకుసామాజిక రిజర్వేషన్లను పటిష్టంగా



అమలు చేయాలి.వ్యవసాయ భూమినివిచక్షణారహితంగా సేకరించడాన్ని ఆపాలి. పునరావాసం కోసం ప్రజల హక్కులను గౌరవించాలి. బుల్డోజర్ రాజ్ వద్దు, నిరంకుశ అధికార యంత్రాంగంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 4 రెట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 రెట్లు పరిహారం ఇవ్వాలి.నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. కనీస వేతనాల హక్కును రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు మంగ బీరయ్య రమావత్ మీట్యా నాయక్ తాంద్ర ఆనందం గురజాల లక్ష్మీనరసింహారెడ్డి బైరగోని మల్లేష్ కర్రె సత్తయ్య, బోడ రాములు బొట్టు సూరి హల్యా సిద్ధమ పాలమాకుల పాలమాకుల ఎల్లేష్ పాలముకుల అపర్ణ పాలమాకుల నరేందర్ గంపల బాబు పాలమాకుల మానిక యాదగిరి పోలబోయిన కనుకయ్య పోలబోయిన రాములు చీటూరి భవాని పాలమాకుల చంద్రకళ పాలమాకుల. నమేష్ పాలమాకులా. నర్సింహులు మానిక పరమేష్ చీటూరి కవిత పాలమాకుల సాహితి తదితరులు పాల్గొన్నారు

# కోడెలలో బిఎస్ఎన్ఎల్ టవర్ పనులు అర్ధాంతరంగా గ్రామస్తుల్లో ఆగ్రహం

**స్తంభాలు మాత్రమే నిలబెట్టేసి, సిగ్నల్ వ్యవస్థలు అమర్చని కాంట్రాక్టర్ "మొదటిసారి వస్తున్న నెట్వర్క్కి ఇదేనా?" అంటూ ప్రజల విమర్శలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం, గూడ పంచాయతీ పరిధిలోని కోడెల గ్రామంలో నెట్వర్క్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన బిఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్వర్క్ టవర్ పనులు నిలిచిపోయాయి. గ్రామంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు అవుతున్న టవర్ కావడంతో ప్రజల్లో ఆశలు పెరిగినా, ఇప్పటి వరకు స్తంభాల నిర్మాణం వరకు మాత్రమే పని సాగి, సిగ్నల్ ఉపకరణాల ఏర్పాటు పూర్తిగా ఆగిపోయింది. "సిగ్నల్ కోసం ఎదురు చూస్తూ మరోసారి నిరాశే" కోడెల గ్రామం అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడ కమ్యూనికేషన్ సేవలు దాదాపు లేవని చెప్పాలి. అత్యవసర సేవలు, విద్యార్థుల ఆన్లైన్ చదువు, ప్రభుత్వం అందించే డిజిటల్ సేవలకు గ్రామస్తులు ఎప్పటికప్పుడు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఈ పరిస్థితుల్లో టవర్ మంజూరు కావడం గ్రామానికి పెద్ద విజయం. అయితే వచ్చిన పనులు ఆగిపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "ఒకటేమిటి సప్లై లైన్ కూడా కలపలేదు!" గ్రామస్తుల ప్రకారం, కాంట్రాక్టర్ బృందం టవర్కు సంబంధించిన పునాది పనులు, స్తంభాల స్థాపన మాత్రమే చేసి వెళ్లిపోయింది. విద్యుత్ సప్లై కనెక్షన్, బిఎస్ఎన్ఎల్ ఉపకరణాలు, సిగ్నల్ యూనిట్లు ఏ పనీ ఇప్పటి వరకు జరగలేదు. గ్రామస్తుల డిమాండ్ ు వెంటనే పనులు పునఃప్రారంభించాలి కోడెల ప్రజలు ప్రభుత్వం, బిఎస్ఎన్ఎల్ అధికారులు వెంటనే స్పందించి నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి, పూర్తి స్థాయిలో సిగ్నల్ అందుబాటులోకి తీసుకురావాలని



కోరుతున్నారు. "మొదటిసారి మన ఊర్లో ఏర్పాటు చేస్తున్న టవర్ ఇలా అర్ధాంతరంగా ఆగిపోవడం సరైంది కాదు" అంటూ గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు రంగంలోకి రావాలి గ్రామ సమస్యను సంబంధిత శాఖలకు తీసుకెళ్లేందుకు సర్పంచ్, ఎమ్మెపిటిసి, మండల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నెట్వర్క్ లేని ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ టవర్ల స్థాపన అత్యవసర అవసరం అని కిల్లో,రాంబాబు వార్డ్ మెంబర్ కిముడు నాగరాజు కెముడు మహేష్ కోడా భీమ్ బాబు కోడా అప్పారావు, రవి, భీంబాబు, గ్రామస్తులుస్పష్టం చేస్తున్నారు.

## జనగామ అమ్మ ఫౌండేషన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** సరిత పుట్టినరోజు సందర్భంగా చలి తీవ్రత దృశ్య చెద్దర్లు పంపిణీ జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు సరిత పుట్టినరోజు సందర్భంగా నెక్కొండ నుండి జనగామ కు వారి స్నేహితులతో కలిసి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు జనగామ బస్టాండ్ రైల్వే స్టేషన్ బ్రిడ్జి కింద ఎమ్మార్వో ఆఫీస్ కింద నిరాశ్రయులకు అనాధలకు చెద్దర్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న సరిత వారి కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి భాగ్యలక్ష్మి బనుక మంజుల నరేష్ యాదవ్ జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి, పండుగ నరేష్, తుంగ సతీష్, బింగి నరసింహులు, గూగుల్తో ప్రభాకర్, ఎండి అఫ్రోజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** తాళ్లపల్లి మంజుల చిదంబరం దంపతుల 26వ వివాహోత్సవ వార్షికోత్సవ సందర్భంగా జనగామ జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ నిర్వహించి ఘనంగా పెళ్లి రోజు వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు మహా అన్న సమర్పణ నిర్వహించిన తాళ్ల పల్లి మంజుల చిదంబరం కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రిని లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఇప్పుడున్న ప్రజలు యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి బింగి నరసింహులు కోయ్యాడ నాని ఎండి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ గుడి లో పొలిపాడ్యమి ఉత్సవం



**సామాన్యుడి అస్త్రం జనగామ** బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆవరణలో మహిళా భక్తులందరూ కార్తీక మాసం 30 రోజులు పూజలు చేసి చివరి రోజు అంటే కార్తీక అమావాస్య తర్వాత రోజు పొలిపాడ్యమి సందర్భంగా మహిళా భక్తులు తెల్లవారుజామున గుడి ఆవరణలో నీటి కొలను ఏర్పాటు చేసి వాటిలో అరటి దొప్పల్లో దీపాలు వదిలారు.ఇది నెమ్మదిగా కదలుతుంటే అద్భుత సోయగాలతో అందర్నీ అలరించాయి ఈ దీపపుకాంతులే వారి జీవితంలో అలముకున్న చీకట్లను పారద్రోలి కాంతిమయం చేస్తాయని నమ్మకం.అనంతరం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ఒడి బియ్యం, చీర సారే సమర్పించారు. ఎరుపు రంగు చీరలు ధరించి భక్తి గీతాలతో దీపారాధన చేస్తూ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని మొక్కుతూ పసుపు కుంకుమలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ అనేకమంది భక్తులు పాల్గొన్నారు

## చరిష్మా పుట్టినరోజు సందర్భంగా జనగామ మాతా శిశు ఆసుపత్రి లో జనగామ అమ్మ క్యాంటీన్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** ఇరుగు చరిష్మా పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులుశ్రీ సాయి చంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు, ఇరుగు హేమలత ఇరుగు కుమారుడు రోహిత్ జనగామ మాతా శిశు ఆసుపత్రి యందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమంలోంచి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న చరిష్మా చిట్టితల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న జనగాం అమ్మ ఫౌండేషన్ టీం జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకుని ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి గండి ఆంజనేయులు ధనలక్ష్మి, చట్ల దానియెలు, మిద్దె పాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ జీవితంలో జర్సింగి కుటుంబం ఎటువంటి అధికార దుర్వినియోగం చేయలేదు

**జామిగూడా సర్పంచ్ అన్నమ్మ భర్త వెంకట రావు ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి**

**మాజీ ఎం పి పి సూర్యనారాయణ**

**మాజీ జెడ్పిటిసి గంగభవానిలి**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** రాజకీయ జీవితంలో జర్సింగి కుటుంబ సభ్యులు రాజకీయ అవినీతి దుర్వినియోగానికి ఏ నాడు పాల్పడలేదని నిజాయితీగా రాజకీయం చేస్తూ ప్రజల మన్నాలను పొందామని మాజీ జెడ్పిటిసి గంగాభవాని , మాజీ ఎం పి పి సూర్యనారాయణ సంయుక్తంగా అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. జామిగూడా పంచాయతీ సర్పంచ్ తెరడా అన్నమ్మ, ఆమె భర్త వెంకటరావు వ్యక్తిగతంగా జర్సింగి కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని, పంచాయతీలో రూ 40 లక్షలు గోల్మాల్ జరిగిందని పంచాయతీ వార్డు నెంబర్లు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారని ఫిర్యాదు చేసిన దానికి మాకు ఎటువంటి సంబంధం లేదని వారన్నారు. పంచాయతీ అభివృద్ధి చేసింది మేమే అని వారు గొప్పలు చెప్పుకుంటున్నారే అది గత వైసిపి ప్రభుత్వంలో ఎంపీ ఎమ్మెల్యేలు మంజూరు చేసినటువంటి రోడ్లను పట్టుకొని మేమే రోడ్లు మంజూరు చేయించి నిర్మాణాలు చేస్తున్నామని గొప్పలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని వారు తప్పు పట్టారు. పంచాయతీ నిధులు గోల్మాల్ జరిగిందని వార్డు నెంబర్లు పంచాయితీ అధికారి వారికి ఫిర్యాదు చేశారని ఫిర్యాదు చేసిన దానికి జెర్సింగి కుటుంబానికి ఎటువంటి సంబంధం లేదని ఇది సర్పంచ్ అన్నమ్మ ఆమె భర్త వెంకట్రావులు గ్రహించాలని వారు హితోవు పలుకారు. జామి గూడ లో జర్సింగి కుటుంబం ఏ విధంగా పరిపాలించిందో ఆ పంచాయతీ ప్రజలకు తెలుసని నీలాంటి కుటీలమైన రాజకీయ వ్యక్తులకు ఏం తెలుసని వారన్నారు. రాజకీయం చేసి సంపాదించుకున్న ఆస్తులు మాకు ఏమీ లేవని కష్టపడి చదువుకొని మా కుటుంబం నుంచి ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకొని మాత్రమే సొంత ఇల్లు నిర్మించుకొని పెదబయలు మండల కేంద్రంలో నివాసం ఉంటు పంచాయతీ నుండి మండల కేంద్రంలో వారి అవసరాల నిమిత్తం వచ్చి పోయే ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందరినీ సమ భావనతో చూస్తూనమ్మే తప్ప వారి లాగా ఈనాడు ఎవరి మనో భావాలు దెబ్బ తీసే విధంగా ప్రవర్తించ లేదని అన్నారు. మా కుటుంబనికి చాలా మానసికంగా ఇబ్బంది కలిగించే విధంగా వారు ప్రవర్తిస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. మీరు చేసిన అభివృద్ధి పనులపై



పంచాయతీలో గ్రామసభ నిర్వహించి పంచాయతీ ప్రజల ముందు మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నిరూపించుకోవాలని జర్సింగి వారి కుటుంబాలపై మరో మారు అవినీతి ఆరోపణాలు చేస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి





**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్**

**పిజిఆర్ఎస్ కు 151 అర్జీలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు నవంబర్ 21 : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 151 వినతులు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐ టీ డి ఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, ఆర్డిఓ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నా రు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం ఏ పి.గవర్నమెంట్.ఏపీ.ఇన్.( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని వై రామవరం మండలం బొడ్డ గంటి పంచాయతీ బచ్చులూరు గ్రామానికి చెందిన వి. ప్రసాద్ ఎంపీటీసీ, వి. సంధ్యారాణి సర్పంచ్ , ఎం. తెల్లనయ్య రెడ్డి, హెల్త్ సబ్ సెంటర్, పాఠశాల భవనము, అంగన్వాడి భవనము మరియు వాటర్ ట్యాంక్ నిర్మించమని అర్జీ సమర్పించారు అడ్డతీగల మండలం తుంగమడుగుల పంచాయతీ, దుప్పుల పాలెం గ్రామానికి చెందిన టి. బాబురావు, పీసా ఉపాధ్యక్షులు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టైఫాయిడ్ జ్వరానికి సంబంధించి మందులు, ఇంజక్షన్లు సరఫరా చేయమని విన్నవించారు ముంచింగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయతీ, పెద్ద వుట్టు గ్రామానికి చెందిన వి. రత్న సర్పంచ్ రోడ్డు మరియు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టమని కోరారు పెదబయలు మండలం వనబంగి పంచాయితీ డుంభగుడు గ్రామానికి చెందిన ఎం మాధురి ఇల్లు నిర్మాణం గురించి అర్జీ సమర్పించారు పాడేరు, హుకుంపేట, పెదబయలు మండలాల్లో ఆదివాసీ మహాసభ సర్వే చేయగా 225 వితంతువులకు వృద్ధాప్యం వాళ్లకు మరియు వికలాంగులకు 90 గ్రామాలకు సర్వే చేయగా ఐదు సంవత్సరాలు పూర్తయిన సైట్ ఓపెన్ కాలేనందున పెన్షన్ మంజూరు కాలేదు. పెన్షన్ మంజూరు చేయమని విన్నవించారు హుకుంపేట మండలం తీగవలస పంచాయతీ కామయ్యపేట గ్రామానికి చెందిన వి. చిరంజీవి పీసా ఉపాధ్యక్షులు, కె.పెంబ్బన్న, పీసా కమిటీ కార్యదర్శి, కె. చిట్టిబాబు గ్రామస్తుడు గ్రామంలో సామాజిక భవనం మంజూరు గురించి, జియో సెల్ టవర్ ఏర్పాటు గురించి అర్జీ సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి ఇంజనీర్, తమర్భ,కొండయ్య పడాల్,డిఆర్డిఎ పిడి వి. మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బివిస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను వంచిస్తున్న పాలకులకు బుద్ధి చెబుతాం

**: జక్కని సంజయ్ కుమార్**

**సామాన్యుడి అస్త్రం, హుజురాబాద్:** బీసీ రిజర్వేషన్ల అంశంపై పాలకపార్టీల వైఖరిని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. బీసీలను వంచిస్తున్న కాంగ్రెస్‌బీజేపీలకు తగిన బుద్ధి చెప్పేందుకు ఉద్యమంతో ముందుకు వస్తామని హెచ్చరించారు. "బీసీలపై కాంగ్రెస్, బీజేపీలకు సిద్ధ శుద్ధి లేదు. మాటమీద నిలబడాలి. 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి. లేకపోతే కుర్చీలు ఖాళీ చేయాలి" అని సంజయ్ హెచ్చరించారు. రిజర్వేషన్లు అమలు కాకపోతే మరోసారి ఆమరణ నిరాహార దీక్షతో రాష్ట్రాన్ని స్తంభింప చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఏర్పాటు చేసిన భారీ బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. గతంలో బీసీల కోసం చేసిన 12 రోజుల ఆమరణ నిరాహార దీక్ష అనంతరం ప్రభుత్వం ప్రకటించిన కుల గణనను తప్పులతడకగా నిర్వహించిందని విమర్శించారు. ప్రత్యేక స్వయం ప్రతిపత్తిగల సంస్థతో కాకుండా ప్రణాళికాశాఖ ద్వారానే కులగణన చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అజాగ్రత్త, కక్షపూరిత ధోరణికి నిదర్శనమన్నారు. ఏకసభ్య కమిషన్ ద్వారా తప్పుడు నివేదికలు రాయించడం ప్రభుత్వానికి మచ్చగాన్నరు. బీజేపీపై కూడా సంజయ్ విమర్శలు గుప్పించారు. పేరు మీద బీసీ ప్రధానమని చెప్పుకుంటున్న మోదీ, బీసీల కోసం ఏమాత్రం పని చేయలేదని విమర్శించారు. నిజంగా ఇరు పార్టీలకూ



బీసీలపై ప్రేమ ఉంటే జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాల్లో అవకాశాలు కల్పించేలా రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అమలు లేకుండా ఎన్నికలకు వెళ్లే ప్రయత్నం చేస్తే బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నాయని సంజయ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంపత్ ముదిరాజ్, ప్రతినిధి ఇపకాయల సాగర్, బుర్ర కుమార్ గౌడ్, పెరుమాండ్ల సదానందం, నాగరాజు, రాజు, మహేందర్, జూపక శివమణి, కందుకూరి భాస్కర్, సొల్లు బాబు, తునికి సమ్మయ్య, నడిగొట్టి రమేష్, ఆళ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు

## సెరికల్చర్ అభివృద్ధికి కలెక్టర్ ప్రోత్సాహం

**డుంబ్రిగుడ మండలంలో 6 మంది లబ్ధిదారులకు బ్యాంకు రుణ చెక్కుల పంపిణీ**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** డుంబ్రిగుడ మండలంలో సెరికల్చర్ రంగాన్ని మరింత బలోపేతం చేసి, గిరిజన కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచే దిశగా ఏఎస్ఆర్ జిల్లా పరిపాలన కీలక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, 6 మంది సెరికల్చర్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాల చెక్కులను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్‌కుమార్ గురువారం అందజేశారు. సెరికల్చర్ రైతులకు ఆర్థిక బలం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన పథకం కింద ఈ రుణాలు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల ఆదాయ వృద్ధి, పట్టు పరిశ్రమకు శక్తినిచ్చే దిశగా ఈ చర్యలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లోని రైతులు పట్టు సాగు ద్వారా ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, సబ్సిడీలు, సాంకేతిక శిక్షణల ద్వారా ఈ రంగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆదాయ మార్గాలను విస్తరించాలి" అని సూచించారు. కార్యక్రమంలో సెరికల్చర్ శాఖ అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రుణాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం, జిల్లా పరిపాలన తమలాంటి చిన్న రైతులకు అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## చింతపల్లిలో కాంగ్రెస్ ఖరారు మనుగడ కోసం కాదు, గెలుపు కోసం అభ్యర్థుల ఎంపిక

**ఒక్కో పంచాయతీ నుంచి పలువురు ముందుకు వచ్చేతో కాంగ్రెస్ బలోపేతం స్పష్టమైందన్న నేతలు**







**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 21-11-2025 శుక్రవారం జరిగిన సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం చింతపల్లి మరియు జి కె,వీధి మండలాల సర్పంచ్ అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సమావేశానికి మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ వంతల బాబూరావు ఆదేశాల మేరకు సీనియర్ నాయకుడు పాంగి శ్రీను బాబు అధ్యక్షత వహించాడు.సమావేశంలో మాట్లాడుతూ మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు, గత ఎన్నికలలో పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులను కనుగొనడానికి ఇబ్బందిపడిన పరిస్థితి గుర్తుచేశారు. ఈసారి మాత్రం పార్టీ బలోపేతం, కార్యకర్తల ఉత్సాహం గణనీయంగా పెరిగిందని, ఒకే పంచాయతీ నుంచి ఇద్దరుముగ్గురు అభ్యర్థులు ముందుకు రావడం కాంగ్రెస్ తిరిగి పాదాలు మోపుతోందనే సంకేతమన్నారు. ఆశావహుల సంఖ్య పెరగడంతో వారికి సమన్వయం కావాలని, పార్టీ నిర్ణయంతో నిలబడే ధైర్యం అవసరమని సూచించారు.మాజీ ఎంపీపీ వంతల బాబూరావు మాట్లాడుతూ, ఈసారి సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ ఏకంగా గెలుచుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని, ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో ఐక్యంగా పని చేస్తే గెలుపు దూరంలో లేదని చెప్పారు. అభ్యర్థుల విజయంతో రాహుల్ గాంధీకి డిల్లీ స్థాయిలో బహుమతిని అందించేలా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోజి కె,వీధి మండల అధ్యక్షులు కిల్లో చిరంజీవి, మర్రి గురుమూర్తి, మొట్టడం బాలరాజు, గెమ్మెలి బొజ్జన, మర్రి రాంబాబు, కొర్ర జగన్, విద్య కమిటీ చైర్మన్ ఆనంద్ పాల్, పాంగి రామకృష్ణ, పాంగి అప్పారావు, వంతల సత్యనారాయణ, గుంట రాజు, పాంగి పాల్సు, వంతల శ్రీనివాస్, పాంగి చిన్నారావు, గెమ్మెలి కృష్ణ, ముప్పల జోగిరాజు తదితర నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ బరిలో 'గిరి బాలుడి బాణం' శ్రీ మోదమాంబ స్కూల్ విద్యార్థి మోహిత్ సాయి సత్తా చాటాడు




**సామాన్యుడి అస్త్రం పాడేరు :**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థి, 10వ తరగతి చదువుతున్న గిరిజన బాలుడు చిట్టపులి మోహిత్ సాయి, విలువిద్య క్రీడలో అరుదైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇంటివల నూజివీడులో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ మరియు సీనియర్ విభాగాల ఎంపిక పోటీల్లో అద్భుత ప్రదర్శన చేసిన మోహిత్ సాయి, పదునైన లక్ష్యం, క్రమశిక్షణ, అత్యుత్తమ క్రీడా నైపుణ్యంతో నిర్వాహకులను ఆకట్టుకున్నారు. ఈ ఎంపికతో అతనికి జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది.పాఠశాల చదువుల్లోనూ మంచి ప్రతిభ కనబరుస్తూ, క్రీడల్లోనూ అదే ధృఢతతో ముందుకు సాగుతున్న మోహిత్ సాయిని అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నాగమణి ఘట్టా, కోచ్ అడపా సుధాకర్ నాయుడు, ఉపాధ్యాయులు, సీనియర్ విలువిద్య క్రీడాకారులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని నిరంతరం ప్రోత్సహిస్తూ, అన్ని విధాలా అండగా నిలుస్తున్న మోహిత్ సాయి తల్లిదండ్రుల సేవాభావాన్ని కూడా యాజమాన్యం ప్రశంసించింది. మోదమాంబ హై స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతాల్లోనూ అధిక ప్రతిభ ఉండే విద్యార్థులు ఉన్నారని మోహిత్ సాయి మరోసారి నిరూపించారు. జాతీయస్థాయిలోనూ ఇదే నైపుణ్యంతో మెరిసి పాఠశాల, జిల్లా ప్రతిష్ట పెంచాలని ఆకాంక్షిస్తున్నాము" అని పేర్కొన్నారు. మోహిత్ సాయి ఎంపికతో పాడేరు ప్రాంతంలో క్రీడాభిమానులు, విద్యాసంస్థలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై....

**– కమిషనర్ తో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం**



**అస్త్రం, హైదరాబాద్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై శుక్రవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి. కర్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ కమిషనర్‌తో విస్తృతంగా చర్చించారు. శేరిలింగంపల్లి పరిధిలో జరుగుతున్న హెచ్-సిటీ ప్రాజెక్టులు, ఎస్ఎన్‌డీపీ నాలాల విస్తరణ పనులు వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయడంలో ఎక్కడా రాజీ పడబోమని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లి అధిక మొత్తంలో నిధులు ఆమోదం పొందేలా కృషి చేస్తానని గాంధీ తెలిపారు. అదేవిధంగా రోడ్ల పునరుద్ధరణకు నిధులు వెంటనే విడుదల చేయాలనీ,మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి చేయాలనీ,కాలనీల్లో స్ట్రీట్ లైట్ల (విధి దీపాలు) లోపాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున వెంటనే మరమ్మతులు, నూతన దీపాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు.కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధి విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కోరారు.ఈ విషయాలపై కమిషనర్ ఆర్ వి కర్ణన్ సానుకూలంగా స్పందించారు. మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, రోడ్ల నిర్మాణం సహా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కెసిఆర్




**వనపర్తి :** రెవెల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు నాగపూర్ గ్రామములో జరిగింది.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్దంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళ్లు,ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని కొనియాడారు ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళ్ళు,కరెంట్ అందక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశములో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు బీమా అందించిన గొప్ప నాయకుడు కే.సి. ఆర్ అని 1000 గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి. సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలి అని జిల్లా కలెక్టరేట్ లు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. పాలమూరు రంగారెడ్డినీ పాడవు పెట్టింది కాంగ్రెస్. 32వేల కోట్లు ఖర్చు పెట్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ గారు 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు. ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రెవెల్లి,ఎద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎనికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు. నాయకులు కష్టపడి పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ జెడ్.పి.టి.సి.భీమన్న,మాజీ ఎం.పి.పి సేనాపతి,మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్"

**మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి " కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల :** అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి " పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో చీరలు పంపిణీ మొట్టమొదట మల్యాల గ్రామం ఎంపిక చేసుకున్నామని తెలిపారు ఆకాశంలో సగం మహిళలు కాబట్టి ఆకాశంలో ఉన్న నీలి రంగు చీరలు సెలక్ట్ చేశామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారుదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, చందుర్తి మండలంలోని స్వశక్తి మహిళలు ముందుకు వస్తే వారికి రైస్ మిల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మల్యాల గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బ్యాంకు మంజూరు చేశామని తెలిపారు.చందుర్తి- మోత్కురావుపేట రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

వస్త్ర పరిశ్రమ సాధికారత.. మహిళా ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగపడుతుందని, మహిళల ఆత్మగౌరవానికి తోడ్పడుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని, 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను చేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు.

## లి స్వయం సహాయ సంఘాలకు బ్యాంక్ రుణాల ద్వారా చేయూత .

**– అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** తేది. 21-11-25 ప్రతి ఒక్క మహిళ లక్షాధికారిని కావాలని లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందజేస్తుంది. శుక్రవారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, డుంబ్రిగుడ మండలం లోని 38 స్వయం సహాయ సంఘాల గ్రూపుల సభ్యులకు 2కోట్ల 10 లక్షల10 వేల రూపాయల చెక్కును అందజేశారు.స్వయం సంఘ సభ్యులందరూ ఈ రుణాలను ఉపయోగించుకొని తిరిగి వాయిదా పద్ధతుల ద్వారా బ్యాంకులకు చెల్లించలన్నారు. డుంబ్రిగుడ మండలానికి చెందిన మల్బరీ తోటలా పెంపకం దారులకు 6 మంది గ్రూప్ సభ్యులకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఆరు లక్ష రూపాయల వడ్డీ లేని రుణం వడ్డీ లేని రుణం బ్యాంకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో , ఆర్డీవో(ఇన్ ఛార్జ్) ఏం లోకేశ్వరరావు, డి ఆర్ డి.ఏ పి డి వి మురళి, ఎల్ డి ఎం ఏం. మాతు నాయుడు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి కె అప్పారావు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుభాకాంక్షలు



**అస్త్రం, శేరిలింగంపల్లి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవలే భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచిన వి నవీన్ యాదవ్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుక్రవారం యూసుఫ్ గూడాలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టిందన్నారు. నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపులో ఎంతో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, మారబోయిన సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియపై కలెక్టర్ ఆదేశాలు

**సిద్దిపేట :** గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ కె. హేమావతి పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బందిరి తగు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు జిల్లాలో గల 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డులలో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కొరకు 2011 సెన్సెస్ మరియు బీసీ రిజర్వేషన్ల కొరకు ూఇఇఇఖఅ 2024 ప్రకారం మొత్తం 50% ఉంచకుండా రిజర్వేషన్ ప్రక్రియ ఆయా డివిజన్ల ఆర్డీవోల నేతృత్వంలో చేపట్టాలని అన్నారు. గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్ ూఇఇఇఖఅ ప్రకారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ విజయ్ కుమార్, సిద్దిపేట గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బిగ్ షాక్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఫేమస్ స్టూడియోస్ అయిన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు ఉఊఓఅ షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజు పేరుతో భారీగా పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు రెండు స్టూడియోలకు కూడా నోటీసులు ఇచ్చారు. స్టూడియోలు చూపించిన విస్తీర్ణం కంటే నిజానికి చాలా పెద్దవిగా ఉన్నట్లు గుర్తించారు. వ్యాపార విస్తీర్ణాన్ని కావాలనే తక్కువగా చూపిస్తూ ఏళ్లుగా తక్కువ ఫీజులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.స్టూడియోలు ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా చూపిస్తూ ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువగా చెల్లిస్తున్నారంటూ బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి అన్నపూర్ణ స్టూడియోస్ రూ.11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తోంది. లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బిజినెస్ చేస్తూ కేవలం 8,100 చదరపు అడుగులే చూపిస్తున్నారు. అలాగే, రామానాయుడు స్టూడియో రూ.2.73 లక్షలు చెల్లించాల్సి ఉండగా... కేవలం రూ.7,600 మాత్రమే చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. 68,000 చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 1900 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ ప్లే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, స్టూడియోస్ చాలా పెద్దవిగా ఉండడంతో పే చేయాల్సిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులో భారీ తేడా ఉన్నట్లు స్పష్టంగా కనిపించింది. దీనిపై సీరియస్ అయిన ఉఊఓఅ సర్కిల్ - 18 అధికారులు పూర్తి ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అలాగే, పూర్తి వివరణతో పాటు అసలైన విస్తీర్ణం ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్



## నయనతారకు మాత్రమే ఎలా సాధ్యం!

హీరోయిన్ గా కెరీర్ మొదలుపెట్టి 22 సంవత్సరాల తర్వాత కూడా చేతి నిండా సినిమాలు అది కూడా కథానాయికగానే అంటే ఆశ్చర్యం కాదు షాక్ కలిగించే విషయం. నయనతార ఎందుకు లేడీ సూపర్ స్టార్ అయ్యిందో అర్థం చేసుకోవాలంటే తన డిమాండ్ చూస్తే సరి. ప్రస్తుతం తన నుంచి రాబోతున్నవి ఒకటి రెండు కాదు ఏకంగా తొమ్మిది చిత్రాలున్నాయి. ఇంకా కొత్తవి సైన్ చేయడానికి కాల్ షీట్లు లేక వెయిటింగ్ లో పెట్టింది. ఇటీవలే బాలకృష్ణ, దర్శకుడు గోపిచంద్ మలినేని కాంబోలో తెరకెక్కబోయే పీరియాడిక్ యాక్షన్ గ్రాండియర్ లో తననే తీసుకున్న సంగతి తెలిసిందే. నాలుగోసారి బాలయ్యతో జట్టు కట్టడం పట్ల ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. చిరంజీవితో చేసిన మన శంకరవరప్రసాద్ గారు జనవరి సంక్రాంతికి విడుదల కానుంది. యష్ టాక్సిక్ ఇప్పటికే సగ భాగం షూటింగ్ పూర్తి చేసుకుని మార్చి రిలీజ్ కు సిద్ధమవుతోంది. వంద కోట్ల బడ్జెట్ తో సుందర్ సి తీస్తున్న మూకుతి అమ్మన్ 2 (అమ్మోరు తల్లి సీక్వెల్) ని కేవలం తన పేరు మీదే బిజినెస్ చేస్తున్నారు. సగం ఓటిటి హక్కుల ద్వారానే రికవర్ అయిపోతుందట. ఇవి కాకుండా డియర్ స్టూడెంట్స్ - పాట్రియాట్ అనే మలయాళం మూవీస్ తో పాటు మన్నన్ గట్టి సిన్స్ 1960, హాయ్, రక్కయి అనే తమిళ సినిమాలు నిర్మాణ దశలో ఉన్నాయ్. ఇవన్నీ 2026లోనే థియేటర్ ప్రేక్షకులను పలకరిస్తాయి. ఒకపక్క శ్రీలీల, రష్మిక మందన్న లాంటి యంగ్ హీరోయిన్స్ దూసుకుపోతున్న టైంలోనూ నయనతార ఇంత డిమాండ్ లో ఉండటం విశేషం.

## మహాలక్ష్మిగా అలరిస్తా..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న దీనికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 27న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మీడియాతో ముచ్చటించింది. 'కాంత' సినిమాలోని నా పర్ఫార్మెన్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు నటిగా నాలో ఉన్న పొటెన్షియల్ చూశారు. చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఇది ఆరంభం మాత్రమే. ఇందులో నేను మహాలక్ష్మి క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను కాలేజ్ గోయింగ్ గర్ల్. హీరో సాగర్‌తో ప్రేమలో ఉంటుంది. కథలో నా క్యారెక్టర్ చాలా ఇంపార్టెంట్. ఈ క్యారెక్టర్ ఆడియన్స్ గుర్తుపెట్టుకునేలా ఉంటుంది. అభిమానం అనేది డివైన్ ఎమోషన్. నేను నార్త్ నుంచి సౌత్‌కి వచ్చినప్పుడు ఇక్కడ అభిమానుల అభిమానం చూసిన తర్వాత ఒక స్టార్‌ని ఎంత గొప్పగా ఆరాధిస్తారో, ప్రేమిస్తారో ప్రత్యక్షంగా చూశాను. అది నిజంగా చాలా గొప్ప ఎమోషన్. ఎలాంటి రిలేషన్ లేకుండా, పరిచయం లేకుండా ఒక వ్యక్తిని అంతలా ఎలా అభిమానిస్తారు అనిపించేది. దర్శకుడు ఈ కథ చెప్పిన తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికింది. ఉపేంద్రతో ఒక కాంబినేషన్ సీన్ ఉంది. ఇందులో ప్రేమ కథ చాలా స్వచ్ఛంగా ఉండబోతుంది. 'నువ్వుంటే చాలు, చిన్ని గుండెలో' పాటలు.. ప్రేమలో ఉన్న గొప్ప ఎమోషన్‌ని చూపించాయి. రామ్‌తో నటించడం అమేజింగ్ ఎక్స్‌పీరియన్స్.



# రెండో టెస్టుకూ ప్రధాన పేసర్ దూరం..
# పిచ్‌పై సఫారీ కెప్టెన్ రియాక్షన్ ఇదే..!

భారత గడ్డపై పదిహేనేళ్ల తర్వాత తొలి టెస్టు విజయంతో దక్షిణాఫ్రికా ఫుల్ జోష్‌లో ఉంది. అదే ఉత్సాహంతో గువాహటిలోనూ గెలుపుపై కన్నేసిన ఆ జట్టుకు భారీ షాక్. మొదటి మ్యాచ్‌కు దూరమైన ప్రధాన పేసర్ కగిసో రబడ రెండో మ్యాచ్ కూడా ఆడడం లేదు. గురువారం సహచరులతో కలిసి నెట్స్ సెషన్‌లో పాల్గొనని రబడ గువాహటి టెస్టుకూ దూరమయ్యాడని శుక్రవారం ఆ టీమ్ కెప్టెన్ తెంబా బవుమా వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో సంచలన విక్టరీతో ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా సిరీస్ పట్టేయాలనుకుంటోంది. గువాహటి టెస్టుకు పక్కాగా సిద్ధమవుతున్న సఫారీ టీమ్ పేసర్ కగిసో రబడ సేవల్ని కోల్పోనుంది. గురువారం నెట్స్‌లో రబడ బౌలింగ్ చేయకపోవడంతో అతడు ఆడడంపై సందేహాలు వ్యక్తమయ్యాయి. బౌలింగ్ కోచ్ పియెట్ బొథా 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటామని చెప్పాడు. కానీ, అతడి ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో గువాహటి టెస్టుకు పక్కన పెట్టేశారు. 'పక్కటెముకల గాయంతో బాధపడుతున్న రబడ ఇంకా కోలుకోలేదు. అందుకే అతడు రెండో టెస్టు ఆడడం లేదు. గువాహటి పిచ్‌ను పరిశీలించాను. అది ఉపఖండంలోని వికెట్ మాదిరిగానే ఉంది. మొదట బ్యాటర్లకు ఆపై స్పిన్నర్లకు అనుకూలించేలా పిచ్ ఉంది. ప్రస్తుతమైతే వికెట్ చాలా



తాజాగా కనిపిస్తోంది. కోల్‌కతా వికెట్ మాదిరిగా అనూహ్యంగా టర్న్ తీసుకోదని అనుకుంటున్నా. మ్యాచ్ రోజు ఉదయం మరోసారి పిచ్‌ను పరిశీలించి రబడ స్థానంలో ఎవరిని తీసుకోవాలి? అనేది నిర్ణయిస్తాం. అతడి అవగాహన ప్రకారం ఆరంభంలో పిచ్ బౌన్స్ అవుతుంది. అయితే.. మ్యాచ్ సాగే కొద్ది స్లో బౌలర్లకు అనుకూలంగా మారుతుంది' అని బవుమా వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో తొలి రెండు రోజులు వెనకబడిన సఫారీ టీమ్ అనూహ్యంగా 30 పరుగుల తేడాతో భారత్‌కు షాకిచ్చింది.

**గిల్ ఔట్.. పంత్‌కు పగ్గాలు**

సిరీస్‌లో ముందంజలో ఉన్న సఫారీ టీమ్‌కు చెక్ పెట్టాలనుకున్న భారత్‌కు మ్యాచ్‌కు ముందే ఎదురుదెబ్బ తగిలింది. తొలి మ్యాచ్‌లో రిటైర్ట్ హర్ట్ అయిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి నుంచి కోలుకుంటున్నందున జట్టుకు దూరమయ్యాడు. దాంతో.. వైస్‌ఇ‌సారథిగా వ్యవహరించనున్నాడు. ఈ వేదికపై ఇదే మొదటి టెస్టు కావడంతో గెలిచేది ఎవరు? పిచ్ ఎలా స్పందిస్తుంది? అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. నవంబర్ 22న రెండో టెస్టు జరుగనుంది. తొందరగా సాయంత్రం కానున్న నేపథ్యంలో మ్యాచ్ 9 గంటలకే షురూ కానుండగా.. లంచ్‌కు ముందే టీ బ్రేక్ ఇవ్వనున్నారు. సాయంత్రం 4 గంటలకే తొలి రోజు ఆట ముగియనుంది.

## గంభీర్‌పై విమర్శల వర్షం.. స్పందించిన బీసీసీఐ

హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్ వచ్చిన తర్వాత పరిమిత ఓవర్ల క్రికెట్‌లో విజయ పరంపర కొనసాగిస్తున్న టీమిండియా.. టెస్టు ఫార్మాట్లో మాత్రం స్థాయికి తగ్గట్లు రాణించలేకపో తోంది. ముఖ్యంగా స్వదేశంలోనూ వరుస మ్యాచ్‌లలో ఓటమి పాలుకావడం విమర్శలకు దారితీస్తోంది. %గంభీర్ మార్గదర్శనంలో సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో కనీవినీ ఎరుగని రీతిలో టెస్టుల్లో టీమిండియా 3-0తో వైట్‌వాష్ అయింది. బంగ్లాదేశ్, వెస్టిండీస్ వంటి ఫామ్‌లోలేని జట్లపై గెలిచినా.. తాజాగా సౌతాఫ్రికాతో తొలి టెస్టులోనూ ఓటమిని మూటగట్టుకుంది. కోల్‌కతా వేదికగా సఫారీలు విధించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా ముప్పై పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై విమర్శలు రాగా.. వేళ్లన్నీ గంభీర్ వైపే చూపాయి. అతడి ఆలోచనకు తగ్గట్లే రూపొందించిన పిచ్‌పై భారత జట్టు బోల్తా పడిందని బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సైతం మండిపడ్డాడు. ఈ క్రమంలో గంభీర్ కూడా పిచ్ పరిస్థితికి తానే కారణమంటూ నైతిక బాధ్యత వహించాడు. అయినా సరే గంభీర్‌పై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి



కార్యదర్శి దేవజిత్ సైకియా తాజాగా స్పందించాడు. గంభీర్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందంటూ అతడికి మద్దతు పలికాడు. "మా సెలక్టర్లు, కోచింగ్ సిబ్బంది.. మరీ ముఖ్యంగా హెడ్‌కోచ్, మా ఆటగాళ్లపై బీసీసీఐకి పూర్తి నమ్మకం ఉంది. ఎవరినీ మేము తక్కువ చేయము. ప్రతి ఒక్కరికి మా మద్దతు ఉంటుంది. అందుకే మా జట్టు చాన్నాళ్లుగా అద్భుత విజయాలు సాధిస్తోంది. అయితే, ఏదో ఒక్క మ్యాచ్ ఓడినంత మాత్రాన దాని గురించి సోషల్ మీడియాలో రచ్చ చేయడం సరికాదు. ఇలాంటి వాళ్లను మేము అస్సలు పట్టించుకోము. ఇదే జట్టు.. ఇదే హెడ్‌కోచ్ మార్గదర్శనంలో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అదే విధంగా.. ఆసియా టీ20 కప్ టోర్నీలోనూ విజేతగా నిలిచింది. ఇంగ్లండ్ గడ్డ మీద ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేసింది" అంటూ దేవజిత్ సైకియా.. గంభీర్, టీమిండియాను సమర్థించాడు. బయటి వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేసే విమర్శలను తాము పట్టించుకోమని రెవ్‌స్పోర్ట్స్‌తో పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### అతడిపై వేటు.. భారత తుదిజట్టులోకి ఆ ఇద్దరు!.. ఇదే సరైంది..



సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో చావోరేవో తేల్చుకునేందుకు టీమిండియా సిద్ధమైంది. గువాహటి వేదికగా శనివారం మొదలయ్యే రెండో టెస్టులో గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని పట్టుదలగా ఉంది. అయితే, కెప్టెన్ శుబ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కావడం ఆందోళనకరంగా పరిణమించింది. గిల్ స్థానంలో రిషభ్ పంత్‌ను బీసీసీఐ తాత్కాలిక కెప్టెన్‌గా నియమించింది. అయితే, తుదిజట్టులో గిల్ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారన్నది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై పంత్ స్పందిస్తూ.. తాము ఇప్పటికే గిల్ రీప్లేస్‌మెంట్ గురించి నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. కానీ ఆ ఆటగాడి పేరు మాత్రం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ సబా కరీం కీలక వ్యాఖ్యలు చేశాడు. గువాహటిలోని బర్సపరా స్టేడియంలో తొలిసారిగా టెస్టు మ్యాచ్ జరుగుతున్న తరుణంలో.. భారత జట్టు ఆరుగురు స్పెషలిస్టు బ్యాటర్లను ఆడించాలని సూచించాడు. అదే విధంగా ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు సీమర్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఇవ్వాలని పేర్కొన్నాడు. ఇందులో భాగంగా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌పై వేటు వేయక తప్పదని సబా కరీం అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో మాట్లాడుతూ.. "శుబ్‌మన్ గిల్ లేకపోవడం టీమిండియాకు పెద్ద దెబ్బ. అయితే, ఇలాంటి సమయంలో తుది జట్టులోకి సాయి సుదర్శన్‌తో పాటు దేవ్‌దత్ పడిక్కల్‌ను కూడా తీసుకుంటే మంచిది. ఆరు స్పెషలిస్టు బ్యాటర్లు.. ఇద్దరు సీమర్లు, ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగాలి. గువాహటిలో గెలవాలంటే ఇదే సరైన కాంబినేషన్. కాబట్టి ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను తప్పించకతప్పదు. బ్యాటింగ్, బౌలింగ్‌లో వైవిధ్యం కోసం అతడిపై వేటు వేయాల్సి వస్తుంది. కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ స్పిన్నర్ల కోటాలో తుదిజట్టులో ఉంటారు. ఇక పేస్ విభాగంలో బుమ్రా, సిరాజ్ ఉండనే ఉన్నారు" అని సబా కరీం పేర్కొన్నాడు. సాయి, పడిక్కల్ రాకతో జట్టులో ఎడమచేతి వాటం ఆటగాళ్ల సంఖ్య పెరుగుతుందని.. అందుకే ధ్రువ్ జురెల్‌ను నాలుగో స్థానంలో ఆడిస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డాడు. అప్పుడు లెఫ్ట్- రైట్ కాంబినేషన్ సెట్ అవుతుందని పేర్కొన్నాడు. కాగా కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీయడంతో పాటు వరుసగా 26, 17 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్.. సౌతాఫ్రికా చేతిలో 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇక తొలి టెస్టులో భారత్ ఆరుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లతో బరిలోకి దిగిన విషయం తెలిసిందే. యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లకు తుదిజట్టులో చోటు ఇచ్చింది. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.